మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | గురువారం | 18-09-2025 | సంపుటి : 14 | సంచిక :103 | పేజీలు :8 | వెల : 3 రూ

RangaReddy | Thursday | 18-09-2025 | Volume :14 | Issue:103 | Pages:8 | Cost : 3

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# మాతో కలిసి రండి..

## ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ పిలుపు..



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) ఎవరు ఎన్ని అవాకులు, చెవాకులు పేలినా పట్టించుకోమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అడ్డంకులకు నిటారుగా నిలబడి తెలంగాణకు కావాల్సిన వాటా సాధించి ఎస్.ఎల్.బి.సిని పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టి, 3.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గుజరాత్‌లో నర్మదా నది, యూపీలో యమునా నదిని శుద్ధి చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు అడ్డంకులు కలిగిస్తున్నారని మండిపడ్డారు.

జీవన ప్రమాణాలు పెంచడమే మూసీ పునరుజ్జీవం..

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు మూసీ పక్కన నివసిస్తున్నారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీకి వరద వచ్చినప్పుడు కొట్టుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసి పక్కన నివాసిస్తున్న వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు మూసీ పునరుజ్జీవనం చేస్తున్నామని వివరించారు. వారికి ఉ ద్యోగ, ఆర్థిక అవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంచడమే మూసీ పునరుజ్జీవం లక్ష్యమని పేర్కొన్నారు. మత సామరస్యానికి దిక్సూచిగా మూసీ వెంట అనేక కట్టడాలు కట్టారని తెలిపారు. మూసీ పునరుజ్జీవం చేసి తెలంగాణ వైతాళికుల విగ్రహాలు పెడతామని చెప్పారు.

డ్రగ్స్ నివారణకు ప్రజల మద్దతు కావాలి..

తెలంగాణ ప్రాంతాన్ని మత్తు మహమ్మారి గంజాయి పట్టిపీడిస్తోందని రేవంత్ తెలిపారు. మధ్య తరగతి యువత సైతం పెడధోరణి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకు ప్రజల మద్దతు కావాలని కోరారు. కొంతమందికి ప్రభుత్వం చేసే ప్రయత్నం నచ్చకపోవచ్చు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు డ్రగ్స్‌ను గేట్ వే ఆఫ్ హైదరాబాద్‌గా మార్చారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ఈగల్ సంస్థను తీసుకువచ్చామని గుర్తు చేశారు. డ్రగ్స్, గంజాయి వెనుక ఎంత పెద్ద వారున్నా ప్రభుత్వం వదిలిపెట్టదని ఆయన హెచ్చరించారు. రాజకీయాల్లో ఉన్న వారికి ఫామ్‌హౌస్‌లు ఉండవచ్చు.. అలా అని డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని ఉద్ఘాటించారు.

పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా ఫ్యూచర్ సిటీ...

ఆనాటి ముఖ్యమంత్రులు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ను నిర్మించారని రేవంత్ గుర్తు చేశారు. నగరంలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు చెప్పారు. భూమిని సేకరించే విషయంలో కొంతమంది నాయకులు అక్కడ ఉన్న రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చేయనవి ఎవరూ.. చేయొద్దని వారు భావిస్తారని పేర్కొన్నారు. దానిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రేపు ప్రపంచ పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా ఫ్యూచర్ సిటీ మారబోతుందని నొక్కి చెప్పారు.

మాతో కలిసి రండి..

2047 రాబోయే వందేళ్ల తెలంగాణ అభివృద్ధి ప్రణాళికను నిర్దేశిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నగరంలో 360 కిలోమీటర్ల మేర ఆర్.ఆర్.ఆర్ రాబోతుందని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య 11 రేడియల్ రింగ్ రోడ్లు వేయనున్నట్లు పేర్కొన్నారు. బుల్లెట్ రైలు కావాలని... కేంద్రానికి ప్రతిపాదన చేశామని తెలిపారు. హైదరాబాద్ నుంచి అమరావతికి గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బులెట్ రైలు ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిపై రాజకీయాలు చేసేవారు తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా మిగులుతారన్నారు. తాము చేసే అభివృద్ధితో కలిసిరండని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. తమతో కలిసిరావడం ఇష్టం లేకపోతే మౌనంగా ఉండండని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఈరోజు (బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సుందరయ్య విజ్ఞాన వేదికలో విద్యార్థులు రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు సర్కార్ నడపడం లేదని.. సర్కస్ నడుపుతున్నారంటూ ఎద్దేవా చేశారు. మంత్రులది ఒక మాట.. ముఖ్యమంత్రిది మరొక మాట అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సృజన్ రెడ్డికి సింగరేణిలో రూ.300కోట్ల టెండర్లు ఇచ్చారని.. గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీకి డబ్బులు ఉండవని విమర్శించారు. నాపై కోపం సిరిసిల్లపై చూపిస్తున్నారు.. రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికీ బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు. కేటీఆర్‌పైన కోపం సిరిసిల్లపైన చూపిస్తున్నారని మండిపడ్డారు. ముంబై పోలీస్‌లు వచ్చి డ్రగ్స్ పట్టుకుంటే తెలంగాణ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడారని ధ్వజమెత్తారు. పది నియోజకవర్గాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో అక్కడి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నిలకు పోవాలని సవాల్ విసిరారు. బీసీ బిల్లుతో బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు ఆర్ఆర్ఆర్‌లో సౌత్ సైడ్ అలైన్‌మెంట్ మార్చారని.. సీఎం రేవంత్ బంధువులు 2,500 ఎకరాల భూములు కొన్నారన్నారు. అలైన్ మెంట్ మార్చితే ఆర్ఆర్ఆర్‌కు డబ్బులు ఇవ్వమని కేంద్రం చెప్పిందని గుర్తుచేశారు. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ తామే కడతామని రేవంత్ కేంద్రానికి చెప్పారని.. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చడం వల్ల మిగతా ప్రాంతాల్లోనూ అలైన్‌మెంట్ మార్చే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి బంధువుల భూములు రేట్లు పెంచేందుకు

2 లో

# గిరిజనుల కోసం మోదీ సర్కార్ సూపర్ స్కీమ్.




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) కేంద్రం జన్ జాతీయ గౌరవ్ వర్ష్‌లో భాగంగా గిరిజనుల కోసం ఒక అదిరిపోయే పథకాన్ని తీసుకొచ్చింది. అదే ఆది కర్మయోగి అభియాన్. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన అభివృద్ధి కార్యక్రమం. దేశంలోని లక్ష గ్రామాలు, 11 కోట్ల మంది గిరిజనులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఆది కర్మయోగి అంటే "గిరిజన నాయకుడు" అని అర్థం. ప్రధాని మోదీ మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆది కర్మయోగి అభియాన్ లక్ష్యం వికసిత్ భారత్ కలను సాకారం చేయడం. దీనిలో భాగంగా ప్రభుత్వం అందించే సేవలు ప్రతి గిరిజన పౌరుడికి చివరి అడుగు వరకు చేరుతాయని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమం గిరిజన వర్గాలను ప్రభుత్వ పథకాలతో నేరుగా కలుపుతుందని చెప్పారు. ఈ పథకం కింద 20 లక్షల మంది ప్రభుత్వ ఉ ద్యోగులు, స్వయం సహాయక బృందాల మహిళలు, గిరిజన యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వీళ్లంతా గిరిజన గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు అందేలా చూస్తారు. ప్రతి గ్రామానికి ఒక 'ఆది సేవా కేంద్రం' ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ప్రజలు అన్ని ప్రభుత్వ సేవలను ఒకే చోట పొందవచ్చు. ఆది వాణి యాప్ అనే కొత్త యాప్‌ను కూడా తీసుకొచ్చారు. ఇది గిరిజన భాషల్లోనే అధికారులతో మాట్లాడేందుకు వీలు కల్పిస్తుంది.

గ్రామాలే తమ భవిష్యత్తును రాసుకుంటాయి

ఈ పథకంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'ఆది సేవా పర్వ్' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో ప్రతి గ్రామం తమ భవిష్యత్తు కోసం ఒక ప్రత్యేకమైన 'విజన్ డాక్యుమెంట్'ను తయారు చేసుకుంటుంది. దీనిని గిరిజన విజన్ 2030 అని పిలుస్తారు. అంటే గ్రామాల ప్రజలే తమ

2 లో

# పంజాబ్ వరదలపై మోదీకి రాహుల్ లేఖ




న్యూఢిల్లీ: సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) వరదలతో తీవ్ర సంక్షోభంలో పడిన పంజాబ్ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.1,600 కోట్ల సాయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పెదవి విరిచారు. కేంద్రం ప్రకటించిన అరకొర సాయంతో పంజాబ్ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అకాల వర్షాలతో పంజాబ్ విపరీతంగా నష్టపోయిందని, 4 లక్షల ఎకరాలకు పైగా వరిపంటకు నష్టం జరిగిందని, 10 లక్షలకు పైగా జంతువులు చనిపోయాయని తెలిపారు. అలాగే లక్షలాది మంది అణగారిన వర్గాల వారు ఇళ్లను కోల్పోయారని, వరదలతో భూములు సాగుకు పనికిరాకుండా పోయాయని అన్నారు. వర్షాల వల్ల పంజాబ్‌లో రూ.20,000 కోట్ల మేరకు నష్టం జరిగిందన్నారు. ఆ మొత్తాన్ని కేంద్రం ఇవ్వాలని కోరారు. పరిస్థితి ఇలా ఉంటే కేంద్రం కేవలం రూ.1,600 కోట్ల ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మేరకు పంజాబ్ వరదలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి రాహుల్ గాంధీ లేఖ రాశారు. సంక్షోభం పెద్దది అయినప్పుడు స్పందన కూడా అంతకంటే సమర్థవంతంగా ఉ ండాలి' అని రాహుల్ గాంధీ ఆ లేఖలో పేర్కొన్నారు. జరిగిన నష్టంపై కేంద్రం తక్షణం పారదర్శక, కచ్చితమైన అంచనా చేపట్టాలని, సమగ్ర సహాయ పునరావాస ప్యాకేజీని ప్రకటించాలని కోరారు. వరదల కారణంగా పెద్దఎత్తున భూములు సమీప భవిష్యత్తులో సాగుకు పనికిరాకుండా పోయే పరిస్థితి ఉందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజుకూ వేలాది ఎకరాలు వరదనీటిలో మునిగిపోయాయని, అనేక గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు. పంజాబ్‌లో ఇటీవల రాహుల్ గాంధీ పర్యటించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. బాధితుల కుటుంబాలను కలుసుకున్నారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న గురుదాస్‌పూర్‌లోని రైతులతో మాట్లాడారు. కాగా, పంజాబ్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని అక్కడి పరిస్థితిపై ఏరియల్ సర్వే జరిపారు. ఈనెల 9న పంజాబ్‌కు రూ.1,600 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మోదీకి రాహుల్ లేఖ రాశారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీ

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరు ప్రకటించారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హొటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని కూడా ముద్రించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు

2 లో



# సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

ఆర్ఆర్ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్ రెడ్డి, వారి బంధువుల డ్రామాలు ఆడుతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కుడితిలో పడ్డ ఎలుకల్లా వారి పరిస్థితి..

పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఆర్ఆర్ఆర్‌లో రేవంత్ రెడ్డి పెద్ద అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. 'త్వరలో ప్రెస్ మీట్ పెడతా. ఫోర్త్ సిటీ లేదు ఏం లేదు. మొత్తం వసూళ్లే. ప్రజల అందరికీ త్వరలోనే అర్థం అవుతుంది' అని మాజీ మంత్రి అన్నారు.

తీన్మార్ మల్లన్న పార్టీపై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారికి అధికారం దక్కుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి అసలు సెక్రటేరియట్ కు వస్తున్నారా? అని ప్రశ్నించారు కేటీఆర్. కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి పాలన నడుపుతున్నారని ఆరోపించారు. ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వక కాలేజీలు బంద్, ఆరోగ్యశ్రీ రాక హాస్పిటల్ సేవలు బంద్, యూరియా లేక వ్యవసాయం బంద్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..

'మా హయాంలో గ్రూప్-1 పేపర్ లీక్ అయిందని తెలిస్తే పరీక్ష రద్దు చేశాం. నీ హయాంలో అవకతవకలు జరిగితే ఎందుకు రద్దు చేయవు. ఎవరిది నియంత పాలన. రేవంత్ రెడ్డి పాలనలో కుటుంబ పాలన లేదంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సృజన్ రెడ్డి నవ్వుతారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి మరో రెండు కాంట్రాక్టులు ఇచ్చారు. రేవంత్ రెడ్డి దోచుకోవడం ఢిల్లీకి మూటలు పంపడం' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 3 సర్వేలు చేయించిందన్నారు. మూడ సర్వేల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ చేయి గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవుపలికారు.

# గిరిజనుల కోసం మోదీ సర్కార్ సూపర్ స్కీమ్.

భవిష్యత్తు ఎలా ఉండాలో వారే ప్లాన్ చేసుకుంటారు!

యువతదే భవిష్యత్తు!

ఐఐటీ, ఐఐఎం లాంటి పెద్ద కాలేజీల స్టూడెంట్స్ కూడా ఈ పథకంలో భాగమవుతారు. వాళ్లు తమ నైపుణ్యాలతో గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరిస్తారు. దీనివల్ల గిరిజనులకు మంచి ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సేవలు అందుతాయి. మొత్తం మీద, ఈ 'ఆది కర్మయోగి అభియాన్' మన దేశాన్ని విక్షిత్ భారత్‌గా మార్చే దిశలో ఒక పెద్ద అడుగు అని చెప్పొచ్చు.

సాధికారత ఉద్యమం

ఈ అభియాన్ కేవలం ఒక కార్యక్రమం కాదని.. ఇది గిరిజన సమాజాన్ని అభివృద్ధి చేసే సాధికారత ఉద్యమం అని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం అన్నారు. ఈ ప్రయత్నం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఒక చారిత్రాత్మక అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీ

జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి రోల్ పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

# నాచారం డివిజన్ లో ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

## ౨- జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** ప్రపంచ నేత, దేశప్రధాని భారత దేశ ప్రతిష్టని ప్రపంచంలోనే అగ్రస్తానానికి తీసుకువెళ్లిన జన నేత నరేంద్రమోడీ 75 వ జన్మదిన వేడుకలు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రాజి రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,అన్వర్, గంధమల్ల గోపి, వేణుగోపాల్, క్రాంతికుమార్, చారీ,సురేష్, సుభాష్, మంజులవాణి, అరుణ,కళావతి లావణ్య, పార్వతి, కాలనీ వాసులు మీసాల యాదగిరి, తెలిఫోన్ యాదగిరి,వేముల యాదయ్య, వేముల ముత్యాలు, కోటి,సాబెర్ భాయ్, కనకయ్య, గణేష్ సింగ్ సురేష్, మరియమ్మ, నర్సమ్మ, విజయలక్ష్మి,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ఫోటో ప్రదర్శన ఏర్పాటు

హైదరాబాద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన ఫోటో ప్రదర్శన ను వీక్షించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజనాధ్ సింగ్, సాంస్కృతిక - పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనలో భాగంగా

ఆపరేషన్ పోలోకు దారితీసిన సంఘటనలు, పరిణామాలను కళ్లకు కట్టేలా హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర సాంస్కృతిక- పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ వీక్షించారు. వారి వెంట కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

చారిత్రక ఘట్టాలను, విముక్తి పోరును ముందుండి నడిపించిన స్వాతంత్ర్య సమరయోధుల వివరాలను పేర్కొంటూ 50 ప్యానెళ్లతో ఈ ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వం నిర్వహించిన 'హైదరాబాద్ విమోచన దినోత్సవం- 2025' వేడుకల్లో ఇది ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేంద్ర సాంస్కృతిక శాఖ సహకారంతో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను సెప్టెంబరు 14న తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో సందర్శకులను, ముఖ్యంగా విద్యార్థులను ఈ ప్రదర్శన ఆకట్టుకుంటోంది.



పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో సీబీసీ, పీఐబీ అదనపు డీజీ శ్రీమతి శృతి పాటిల్, సీబీసీ ఏడీ శ్రీ జి. కోటేశ్వర రావు మంత్రుల వెంట ఉన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

## - రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో..







**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం రామాంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో రామంతపూర్ హెూమియోపతి హాస్పటల్ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన

ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పుడు హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని ఆనాటి హెూంశాఖ మంత్రివర్యులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం సర్కార్ మెడలు వంచి హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందని, అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని ప్రభాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బండారు శ్రీవాణి వెంకటరావు, బిజెపి నాయకులు రేవు నరసింహ కురుమ, వల్లపు జగన్ యాదవ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, రవీందర్, శాగా రవి, వేముల తిరుపతయ్య,జి. సురేష్, దర్శనల సుధాకర్, శైలేందర్, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, కల్మకల లింగం, మహేశ్వర్ రెడ్డి, శీలం సోమశేఖర్, వేముల వెంకట్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, దయాకర్ రెడ్డి, ఇలిటం నరసింహారెడ్డి, సిహెచ్. రాములు, పర్వతాలు, శర్మ, మల్లేష్ యాదవ్, మురళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న కంది ఆగిరెడ్డి, కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం లో విశ్వకర్మ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహెూత్సవం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ మహెూత్సవం పూజ కార్యక్రమంలో మాజీ గడ్డిఅన్నారం మార్కెట్ వైస్ చైర్మన్ కంది ఆగి రెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంది ఆగిరెడ్డి, కంది శ్రవణ్ కుమార్ రెడ్డి లను విశ్వకర్మ సంఘం కమిటీ ప్రతిదులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ చారి ,రామచంద్ర చారి ,కోటేశ్వర చారి ,కుమార్ చారి ,నాగరాజు చారి , కాసోజు నర్సింహ చారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్శిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల పరిశ్రమ సందర్శన

**పోచారం సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచమ్మ మున్సిపల్ పరిధిలోని అనురాగ్ యూనివర్శిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఫైనల్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు 13-09-2025న మేడిపల్లి లోని లాండ్ మార్క్ ప్రీమియం కార్స్ ప్రై. లిమిటెడ్( క్రియా మోటర్స్ సర్వీస్ సెంటర్) ను సందర్శించారు. ఐ.ఈ.ఈ.ఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ %ం% నానో టెక్నాలజీ కౌన్సిల్ స్టూడెంట్ చాప్టర్, అనురాగ్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ సందర్శనలో విద్యార్థులు కార్ల సర్వీసింగ్ మరియు రిపేరు పద్ధతులపై ప్రాయోగిక అవగాహన పొందారు.కంపెనీ సర్వీస్ మేనేజర్ క్రాంతి మరియు మేనేజర్ శ్రీనివాస్ రిపేర్ మరియు సర్వీసింగ్ లోని అన్ని అంశాలనువివరించారు. ఈ సందర్శనను అధ్యాపకులు డా. జష్ కుమార్ సమన్వయం చేశారు.

ఈ అవకాశం కల్పించిన డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొ.వి. విజయ్ కుమార్, అసోసియేట్ డీన్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి డా. కె. శ్రీనివాస చలపతి, అనురాగ్ యూనివర్శిటీ మేనేజ్‌మెంట్, లాండ్ మార్క్ ప్రీమియం కార్స్ ప్రై.లిమిటెడ్ మేనేజ్‌మెంట్ కు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోండి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ నిర్వహిస్తున్న సందర్భంగా. దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మండల మెడికల్ ఆఫీసర్ రవితేజ ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎమ్మార్వో అండాలు, ఎంపీడీవో సురేష్ కుమార్ పాల్గొని బుధవారం రిబ్బన్ కట్ చేశారు. అనంతరం జనగాం ఏరియా హాస్పిటల్ డాక్టర్ దత్తు రాజు ఈ ఎన్ టి స్పెషలిస్ట్ చెవి ముక్కు గొంతు డాక్టర్ దత్తు రాజు 14 రకాల ఆరోగ్య సేవలు పరీక్షలు నిర్వహించి 150 మంది పేషెంట్లకు చూడడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో అండాలు, ఎంపీడీవో సురేష్ కుమార్ మాట్లాడుతూ, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు.జనగాం ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు వస్తున్నారు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకొని తప్పనిసరిగా చూపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ శిరీష, డాక్టర్ జశ్విక, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, రామ్మూర్తి, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మర్ సిస్టర్ నగేష్, సూపర్వైజర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, విజయ డైరీ జిల్లా చైర్మన్ కాసరపు ధర్మారెడ్డి, ఓడపల్లి రవి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్. మండల ఐసీసీ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,

# 23న లేబర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి: ఎం రాంబాబు



**తిరుమలగిరి, సెప్టెంబర్ 17( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తిరుమలగిరి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం పాక మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమ నిధుల నుండి రూ.346.36 కోట్లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దారి మళ్లించడం అన్యాయమని ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తోందని విమర్శించారు.

వెల్ఫేర్ బోర్డు నిధులను తిరిగి బోర్డులో జమ చేసి, కార్మికులకు నేరుగా సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని ఇందులో భాగంగా ఈ నెల 23న సూర్యాపేట జిల్లా లేబర్ కార్యాలయాల ముందు ధర్నా విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

సమావేశంలో మండల కన్వీనర్ గా కొండబోయిన లింగయ్య, సభ్యులుగా ఏనుగుల గణేష్, పాక మహేష్, ఇట్టిపోయిన నాగరాజు కొమరమల్లు లింగయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చిన్న నాగరాజు, కడారి రవి, కొమరయ్య వీరమల్లు మంజుల, పద్మ, యామ గాని సురేష్, రేగుల మహేందర్, ఇట్ట బోయిన నాగరాజు, పాక మహేష్ పైయంల సురేష్, చిన బోయిన లింగయ్య,వెంకన్న మల్లయ్య,సులోచన, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక సారధి కళాకారులు కళాప్రదర్శన

**సూర్యాపేట జిల్లా (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం.. అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వతంత్ర సమరయోధులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికీ 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన అభివృద్ధి సంక్షేమ పథకాలపై సాంస్కృతిక సారధి కళాకారులు కళ ప్రదర్శనలు సబికులను ఆకట్టుకునేలా ఆటపాటలతో ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, కార్యదర్శి పల్లెల రాములు, ఉపాధ్యక్షులు, వంటేపాక ప్రియాంక, టీం లీడర్స్. పల్లెల లక్ష్మణ్, వెన్నెల నాగరాజు, టీం సభ్యులు గడ్డం ఉదయ్, గంట బిక్షపతి,మాగి శంకర్, ఈర్ల సైదులు, పాక ఉపేందర్, వేముల శ్రావణ్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, చల్ల లక్ష్మి,



ములకలపల్లి మల్లమ్మ ,సిరిపంగి రాధ,, మేడి ప్రియదర్శిని, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా కార్మిక దినోత్సవం

**౧- ఎండ ఆవిష్కరించిన బిజెపి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ బాలచందర్**



**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):**విశ్వకర్మదినోత్సవం, జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో బి ఎంఎస్ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ విశ్వకర్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ భారతదేశంలో విశ్వకర్మ దినోత్సవం అయిన సెప్టెంబర్



17ను జాతీయ శ్రామికుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. భారతీయ మాజ్దూర్ సంగ్ కోటి మందికి పైగా సభ్యులు కల్గిన అతిపెద్ద కార్మిక సంఘం అని, ఈ సంఘం ఎల్లప్పుడూ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికుల హక్కుల కోసం,కార్మికుల శ్రేయస్సు కోసం, కార్మికుల సంక్షేమం కోసం, అహర్నిశలు ఎల్లవేళలా కృషి చేస్తూ, జాతీయ భావాలు కల్గిన కార్మిక సంఘం అని తెలియజేశారు.

అదేవిధంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికుల న్యాయమైన కోరికల కోసం, వారితో పాటు భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకుల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డి. కోటేశ్వరరావు, పి. సంపత్, ఈ. మహేష్, డి. యాదగిరి, ఎం. ఆగయ్య, జె. శంకర్, పున వెంకటేష్, కె. రామాంజనేయులు, ఎస్.కె.సయ్యద్, కె. నర్సిరెడ్డి, కె. రమ, సరూప రెడ్డమ్మ, లీలావతి, డి. బాలమణి, కె. నాగమణి, అజ్మీర్ చక్రి, శ్యామల కృష్ణవేణి భారతి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ కి బస్సులు వచ్చేలా ప్రయత్నం చేస్తున్న జేపీసీ నాయకులు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ జేపీసీ కన్వీనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డివిజనల్ ఇంజనీర్ అరవింద్ ఆయన కార్యాలయంలో కలిసి రైల్వే వంతెన నిర్మాణంలో ఇరువైపులో ఉన్న రోడ్ ఫోర్ వీలర్స్ అనగా ఆర్టిసి బస్సులు పోవడానికి వీలుగా బీటి రోడ్డు వేయించి వ్యాపారస్తులకు విద్యార్థులకు వృద్ధులకు వారి కష్టాల నుంచి దూరం చేసిన వారవుతారని వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు సానుకూలంగా స్పందించి తొందర్లో బీటీ రోడ్డు వేయిస్తామని ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీకి. కమిటీ వారు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ బండారు శ్రీనివాస్ గౌడ్, సాకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జేసు సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్త, అల్లు కమలాకర్, ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**కాజిపేట్ సెప్టెంబర్ 17 నమస్తే హైదరాబాద్** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినంను బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాజిపేట్ చౌరస్తాలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పోనగోటి వెంకట్ రావు, సీనియర్ నాయకులు చాంద్ పాషా, జాఫర్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు తక్కలపల్లి నిఖిల్ రావు,గొర్రె రాజు,పోలు శ్యామ్,గడ్డం భరత్,మొగిలి, సతీష్, భాస్కర్ ,ఈశ్వర్, పవన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరుగుతాయని చెప్పినా వినిపించుకొని తిరుమల ఏజెన్సీస్ యాజమాన్యం



**ధర్మ సాగర్, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్ )** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం శివారులో తిరుమల ఏజెన్సీస్ రింగ్ రోడ్డుకు అతి దగ్గరలో ఉన్న షాప్ కి ధర్మసాగర్ మడికొండ మధ్యలో ఉన్న ఈ షాప్ కి నిత్యం రద్దీగా ఉన్న ప్రదేశంలో పలు వాహనాలు తిరుగుతున్నాయి అకస్మాత్తుగా షాప్ కు ఎదురుంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా పార్కింగ్ ప్లేస్ ఏర్పాట్లు చేసి అందులో వేకిల్స్ నిలుపుచున్నారు హెవీ వెహికల్స్ సిమెంట్ రాడ్ కోసం వచ్చిన వెహికల్స్ ని అల నిలిపి వేస్తున్నారు వచ్చిపోయే వెహికల్స్ ని సడన్గా రివర్స్ వెహికల్స్ ని తీసేసరికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు పలుమార్లు యాక్సిడెంట్లు అవుతాయి అని చెప్పినా యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేదు కావున దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**ఘట్కేసర్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

ఈ రిలే నిరాహార దీక్షలో చింతల బుచ్చిరెడ్డి, మన్నె నర్సింగ్ రావు, వంగేటి జగ్గారెడ్డి, ములుగం మల్లేష్, దాసరి జగ్గారెడ్డి పాల్గొన్నారు.

ఈ సభకు సంఘీభావంగా రేసు లక్ష్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, స్రవంతి కృష్ణ రెడ్డి, ధర్మ రెడ్డి, దామోదర్ రెడ్డి, సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**ఆల్విన్ కాలనీ డివిజన్124 ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ లో నివసించే శాంతమ్మ(69) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. జి.రవి, సిహెచ్.భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, అర్వరవి, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య, కాలనీ వాసులు, తదితరులు ఉన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జెండా ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ విద్యాధర్



**పోచారం సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆవరణలో జెండా ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ విద్యాధర్.

వారు మాట్లాడుతూ తెలంగాణ రాజా కార్ల నుంచి విముక్తి పొంది ప్రజా పాలన దిశగా అడుగు వేసిన రోజు జరుపుకోవడం, మన భావితరాలకు తెలియజేయడం మన బాధ్యతగా భావించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, మున్సిపల్ మేనేజర్ అశోక్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అబ్బవతిని నరసింహ, కాంగ్రెస్ పోచారం అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్ కుమార్, వివిధ హోదాలో ఉన్న నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 17)** మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామానికి చెందిన ఓర్సు శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ సందర్భంగా తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకష్ణ, ఆ సంఘం నాయకులు బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి, తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు శివరాత్రి గోపి, వీరస్వామి, కొడదల రాజు, కోడదల మహేష్, ఆలకుంట్ల వెంకన్న, ఆలకుంట్ల నవీన్, పల్లపు సతీష్, బండారి రాజు, ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు సెప్టెంబర్-17 ముమ్మాటికి విద్రోహ దినమే



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 17)** సెప్టెంబర్ %-%17 తెలంగాణకు విలీనం, విమోచన దినం కాదని ముమ్మాటికి విద్రోహ దినమే అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్ అన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆద్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ యానాల వీరారెడ్డి స్థూపం వద్ద తెలంగాణకు సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా పాటిస్తూ నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 నుంచి 1952 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారత విప్లవానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మహత్తర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటాన్ని వివిధ రాజకీయ పార్టీలు తమ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంపై ఉక్కు పాదం మోపి, ప్రజల హక్కులను, స్వేచ్ఛను హరించి వేసి, అనేక మందిని పొట్టన పెట్టుకుందన్నారు. నేడు తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం అంటూ వాస్తవాలను దాస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూములను పంచారని, వెట్టిచాకిరి, పీడన, వివక్షత, అణిచివేతలను రద్దు చేయడం జరిగిందన్నారు. యూనియన్ సైన్యాలు వచ్చి దాడులు, హత్యలు చేసి ప్రజలు సాధించుకున్న వాటిని తిరిగి ప్రజలు కోల్పోయే విధంగా అణచివేశారని అన్నారు. అందుకే సెప్టెంబర్%-%17 తెలంగాణ విద్రోహ దినమే అన్నారు. నాడు సాయుధ పోరాటంలో దున్నేవానికే భూమి కావాలని, దోపిడీ వ్యవస్థ రద్దు కావాలని కమ్యూనిస్టు పార్టీ నినదించిందని ఆ పోరాట వెలుగులో ప్రజలు ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు తడకమళ్ల సంజీవ, యానాల సుధాకర్‌రెడ్డి, కాసం వీరయ్య, నాతి ఉప్పలయ్య, గాడుదుల శ్రీను, పల్లెర్ల సోమయ్య, దిగోజు ఉపేందర్, భూషబోయిన రమేష్, నాతి బాలరాజు, తంగెళ్లపల్లి విక్రమ్, వేముల గణేష్, పల్లెర్ల మల్లేష్, బచ్చు విజయ్, కాత నరేష్ , ఏనుగుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని తిరు కల్యాణం మహోత్సవంలో పాల్గొన్న బండి రమేష్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** బుధవారం రోజు పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణమహోత్సవం సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొనడం జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య శాలువాతో సత్కరించారు. స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు , ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్,ఏ ఎం సి చైర్మన్ పుష్పరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, గాదె శివ చౌదరి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## కంచి మహేందర్ ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్ కి బయలుదేరిన బీజేపి శ్రేణులు





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):నగరంలోని తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జింఖాన పరేడ్ గ్రాండ్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్ నుండి బీజేపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో భారీగా శ్రేణులు తరలి వెళ్ళారు. ఈ నేపథ్యంలో కంచి మహేందర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిన రోజని కానీ సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవమని జరుపుకోవడం సిగ్గుచేటు అని తెలిపారు. ఎం ఐ ఎం వారి మెప్పుకోసమే ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం లేదని విమర్శించారు. నైజాం పాలకుల నుండి విముక్తి కలిగిన రోజుని తెలంగాణ ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, డాక్టర్ కిరణ్, యాదగిరి శివరంజని బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ పురోగతికి కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , సాంబశివరావు,అంకారావు, అబ్దుల్ రెహమాన్, రాములు యాదవ్, సత్యం, భుజంగం,అప్పలరాజు, ముక్తార్, నరసింహ,కృష్ణ యాదవ్, రవి, భాస్కర్, మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి,జ్యోతి న్యూస్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ ప్రశాంతి నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అశోక్, సుభాష్, రాజేష్, కృష్ణ, రమేష్, కుమార్, నరసింహ, సాయి, పవన్ స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రవికుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర విమోచన దినోత్సవం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు నియోజవర్గంలో కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, బంజారా బస్తీలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ1948 సెప్టెంబర్ 16 వరకూ నిజాంల పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం.. సెప్టెంబర్ 17న భారత సమాఖ్యలో విలీనమైంది. నాటి నుంచి ప్రతి ఏడాది ఈరోజును రాష్ట్ర విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా.. హైదరాబాద్ సంస్థానంలో మాత్రం నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలన మరో 13 నెలలు కొనసాగింది. వారి పాలనలో హైదరాబాద్ సంస్థానం బానిసత్వంలో మగ్గిపోయింది. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేతృత్వంలో అప్పటి భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో ప్రకటించింది. 1948 సెప్టెంబర్ 13న ఇండియన్ ఆర్మీ హైదరాబాద్ లోకి ప్రవేశించగా.. నాలుగురోజుల్లో నిజాం వారికి లొంగిపోయాడు. 17న అతని లొంగుబాటుపై అధికారిక ప్రకటన రావడంతో హైదరాబాద్ భారత్ లో విలీనమైంది. ఈ పోరాటంలో ఎంతోమంది తెలంగాణ ప్రజలు ప్రాణ త్యాగం చేయగా.. రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం, చంద్రరాజేశ్వరరావు, షోయాబుల్లాఖాన్ వంటి నాయకులు కీలక పాత్ర పోషించారు. .ఈ కార్యక్రమంలో అశోక్ కురుమ ,రాధాకృష్ణ యాదవ్, అరవింద్, ఆంజనేయులు సాగర్, మహేష్ యాదవ్, పద్మ, సరోజ రెడ్డి మేరీ, రవి నాయక్, సంజీవ్, సురేష్ యాదవ్, ఆత్మరావ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం ఘనంగా జరుపుకున్న రాష్ట్ర జనసేన నాయకులు.




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ వద్ద తెలంగాణ జనసేన ఇన్చార్జ్ నేమూరీ శంకర్ గౌడ్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని జన శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని జనసేన తరుపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గం ఇంచార్జ్ లు మరియు గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవానుడి జయంతీ వేడుకలు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 17)** మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సకల చరాచర జగత్తుకు ఆది పురుషుడైన విశ్వకర్మ భగవానుడి జయంతీ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, విశకర్మ పతాకావిష్కరణ చేశారు. అలాగే గ్రామానికి చెందిన సైరెడ్డి మల్లారెడ్డి %-%వసంతాదేవి దంపతులు తమ తల్లీదండ్రులైన క్రీశే. సైరెడ్డి పిచ్చిరెడ్డి%-%లక్ష్మమ్మల జ్ఞాపకార్థం స్వామి, అమ్మవార్లకు రూ.1.50లక్షల విలువ గల వెండి కిరిటాలను బహుకరించారు. అనంతరం ఆలయంలో హెూమం, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడోజు పోతులూర చారి, బొల్లు వీరయ్య, ఆకుల వెంకటయ్య, మేడోజు రాంబ్రహ్మం, మేడోజు ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, మామిడి సత్యనారాయణ, బాణాల పోతులూరాచారి, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి కాపీ ని బండారి రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ ఎమ్మార్వో వాణీ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** ఇటీవల మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కి అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన తీర్మాన కాపీ ని వారి కుటుంబ సభ్యులకు బుధవారం ఉప్పల్ ఎమ్మార్వో వాణీ రెడ్డి , అధికారులు అందజేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2025 ఆగస్టు 31వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులర్పించింది అని

మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."అను సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి, బండారి రాజిరెడ్డి కి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించింది అని ఆ లేఖలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 17)**భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ ఆధ్వర్యంలో నాగారం ఎక్స్‌రోడ్డులో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం నాగారంబంగ్లాలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ కొత్తోజు ఎల్లాచారి, నర్సింగ వెంకన్న, బొబ్బలి కిరణ్, బోల్లెట్ల సురేష్, కన్నెబోయిన సాయిలు, పేరాల బాషా, మంగదడ్ల కొమిరెల్లి, పేరాల చింటూ, నీలం లింగయ్య, కన్నెబోయిన రాములు, బాషబోయిన యాదగిరి, బట్టు సోమేష్, శంకర్, గణేష్, వంగూరి వీరేష్, బొబ్బలి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 17)** నాగారం మండలంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె.మారయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగేశ్వర్ రావు, విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కష్ణకాంత్, పీహెచ్‌సీలో డాక్టర్ నాగరాజు, పంచాయితీరాజ్ శాఖ కార్యాలయంలో డీఈఈ బాబురావు, పశు వైద్యశాలలో డాక్టర్ బత్తుల రవి, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈఈ మహేంద్రనాథ్, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం వెంకన్న, మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపల్ చంద్రబాబు జాతీయ జెండాలను ఎగరవేశారు. అలాగే ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, డీటీ షాహిన్‌బేగం, ఏపీవో రవి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి నగర్ లో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ లో బుధవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్, డీజీమ్ రజనీకాంత్, ఏ ఈ. రవీందర్, మున్సిపల్ ఏఈ సాయికిరణ్ తదితర అధికారులతో కలిసి పర్యటించారు. రామ్ రెడ్డి నగర్ బస్తీలో పర్యటించి అధికారులకు యు జి డి పైప్ లైన్, డ్రైనేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులతో కార్పొరేటర్ చేతన హరీష్ కోరడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ల తో కూడా కార్పొరేటర్ చేతన హరీష్ రామిరెడ్డి నగర్ లో యు జి డి సమస్య గత నాలుగు సంవత్సరాలుగా పరిష్కారం కావట్లేదు రామ్ రెడ్డి నగర్ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని త్వరగా పరిష్కరించాలని ఎంపీ, ఎమ్మెల్యే లను కార్పొరేటర్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రామ్ రెడ్డి నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై సన్నాహక సమావేశం


### హాజరైన శ్రీ నగర్ కాలనీ ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ యాదవ్ అధ్యక్షతన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు

ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొంటూ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అహమద్, అబ్బు ఖాన్, మోహన్, మధుకర్ యాదవ్, నర్సింగ్ గౌడ్, మారుతి, రాములు, కవిత ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు దేవేందర్ , ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విరబ్రభమేంద్రస్వామి పూజలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ డివిజన్ లోని శ్రీ విరబ్రభమేంద్ర స్వామి దేవస్థానం లో విశ్వకర్మ కమిటీ శ్రీనివాసపురం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహెూత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె. పాషా,కుర్మా శ్రీకాంత్, అంగని సాయినాథ్,విశ్వకర్మ సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ చారి ,రామచంద్ర చారి ,కోటేశ్వర చారి ,కుమార్ చారి ,నాగరాజు చారి , శ్రీనివాస్ చారీ రామ్ రెడ్డి నగర్,కాసోజు నర్సింహా చారి ఇతర కమిటీ సభ్యులుతో కలిసి పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న యువకుడు



**మేడిపల్లి ,సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్):** భార్య భర్తల మధ్య గొడవతో మనస్థాపానికి గురైన భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూర్ కి చెందిన మంగలి సురేష్ (24), భార్య పుల్లంగారి అఖిల (22) వీరికి మూడు సంవత్సరాల బాబు ఉన్నాడు. సురేష్ కుటుంబంతో సహా బోడుప్పల్ మల్లికార్జున నగర్ లో నివసిస్తున్నాడు. సురేష్ ఎస్ ఆర్ నగర్ లో బార్బర్ షాప్ లో పని చేస్తుండగా, భార్య అఖిల రియల్ ఎస్టేట్ కంపనీలో టెలి కాలర్ గా పనిచేస్తుంది. వీరిది ప్రేమ వివాహం కాగా మూడు నెలల నుంచి వీరిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం సురేష్ పనికి వెళ్లనని చెప్పి ఇంట్లోనే ఉన్నాడు. భార్య డ్యూటీకి వెళ్లగా ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సురేష్ అతని ఫోన్లో స్టేటస్ లో చనిపోతున్న అని పెట్టుకోగ కొందరు భార్యకు ఫోన్ చేసి చెప్పడంతో ఇంటికి వచ్చి చూడగా భర్త ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# హైకోర్టు కాలనీ- హెచ్ఎంటి నగర్ కాలనీ నూతన లింకు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- పాల్గొన్న కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, శాంతి సాయి జన్ శేఖర్**
**రూ. 17 లక్షల వ్యయంతో చేపట్టిన లింకు రోడ్డు నిర్మాణ పనులు**



**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** 17 లక్షల రూపాయల వ్యయంతో హైకోర్టు కాలనీ- హెచ్ఎంటి నగర్ లింకు రోడ్డు పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ల తో కలిసి శంకుస్థాపన చేశారు.



అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యార్థం, ప్రజలకు లింకు రోడ్ల ద్వారా చాలా వెసులుబాటు కలుగుతుందని హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి నగర్ కి బాగా పాడైపోయిన రోడ్డుని వీలైనంత తొందరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.
కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్ చిల్కానగర్ డివిజన్, నాచారం డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లో ప్రోటోకాల్ పాటించాలని నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు..

**మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ కమిషనర్ కి వినతి పత్రం**



**మేడిపల్లి ,సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ప్రోటోకాల్ పాటించడం లేదని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని,ఇతర పార్టీల మాజీ కార్పొరేటర్లు,నాయకులను పిలవకుండా అధికార పార్టీ నేతలతో కార్యక్రమాలు చేయడానికి ఖండిస్తూ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్ శైలజ కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ బిజెపి కార్యాలయం వద్ద ఘనంగా తెలంగాణ విమోచవ దినోత్సవ వేడుకలు

**ఉడివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో..**





**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ బిజెపి కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ షామీర్పేట్ ధర్మారెడ్డి హాజరై జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఆనాడు నిజాం సర్కార్ నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడి తెలంగాణ ప్రజలకి విముక్తిని ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ నిజాం సర్కార్ తెలంగాణ ఆడబిడ్డలమానప్రాణాలు దోచుకున్న రజాకర్లకు మద్దతునిస్తూ ప్రజల ఉసురు పోసుకున్నారు ఎంతోమంది సాయుధ పోరాటాలు పురిటి గడ్డ లో తెలంగాణ చాకలి ఐలమ్మ కొమరం భీమ్ లాంటి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేసిన నిజాం సర్కార్ ని తలవంచేలా చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి ఘనంగా నివాళులర్పించాలని రేపు రాబోయేది మన ప్రభుత్వమే అని సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అధికారికంగా ప్రభుత్వ లాంఛనాలతో జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ ,కోశాధికారి దువ్వల రమేష్, ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్, అంజి రెడ్డి, నామ అనిత, సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మాచారి, షామీర్పేట్ హనుమంత్ రెడ్డి, బింగి దశరథ్ గౌడ్, జాజుల నాగేష్ గౌడ్, మీనంపల్లి సురేష్ గౌడ్, మామిళ్ళ బాలరాజు, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, శ్రీధర్ గుప్తా, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , ఫకీర్ నర్సిరెడ్డి ,మద్దెల పద్మ, మంగ శరత్ ముదిరాజ్ కట్టా కృష్ణారెడ్డి, రామయ్య, సాయి వెంకట్ ముదిరాజ్, నవీన్, జయరాం, నిశాంత్, భాస్కర్ గౌడ్, గౌరిగిరాజు, అరుణ్, సాయి ముదిరాజ్, రాజు, వంశీ, అఖిల్, సునీల్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపూర్లో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం..



**మేడిపల్లి ( నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్లో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని, అనంతరం ఆలయ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, కిరణ్, కిరణ్ నాయక్, అమర్ పటేల్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.

# తెలంగాణ సాయుధ రైటంగా పోరాట అమరవీరుల స్పూర్తితో కేంద్ర బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**వీర తెలంగాణ సాయుధ పోరాట వక్రీకరణను తిప్పి కొట్టాలి.**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్**





**నమస్తే హైదరాబాద్ :** వనపర్తి జిల్లా:సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట వారోత్సవాలు సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీని సిపిఎం సీనియర్ నాయకులు నాగిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు, గ్రామంలో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి, పాత బ్యాంకు ముందు సభ నిర్వహించడం జరిగింది. సభ కంటే ముందు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్ పూలదండ వేసి నివాళులర్పించారు, అనంతరం నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ....
భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని. ఈ పోరాటాన్ని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ లు వక్రీకరిస్తూ హిందూ- ముస్లిం వివాదంగా ప్రచారం చేయటం సరైనది కాదని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అనేక విజయాలు సాధించారని కానీ నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ లు పోరాట వాస్తవాలను వక్రీకరిస్తున్నాయి. అలా చేస్తే తిరుగుబాటు తప్పదని అన్నారు .తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అనేక విజయాలు సాధించింది. 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించింది. పది లక్షల ఎకరాల భూములు పంచి. కూలి పెంచారు .వెట్టి చాకిరి విముక్తి చేశారు. వడ్డీ అప్పులు రద్దు చేశారు. ఎందరో మహానుభావులు అసమాన ధైర్య సాహసాలు త్యాగాలు చేశారు. ఈ ప్రాంత ప్రజలు నేడు కొంతైనా మెరుగైన జీవితం గడుపుతున్నారంటే నాటి ఆ పోరాటమే కారణమని అన్నారు. నిజాం కు జామిందార్లు, జాగిర్దారులు, దేశ్ముకులు, పటేళ్లు, పట్వారిలు ఊడిగం చేశారు. వీరి దౌర్జన్యాలు పరాకాష్టకు చేరడం వల్లే తెలంగాణ సాయుధ పోరాటం ఆవిర్భవించింది అన్నారు. ప్రస్తుతం విరంతా లేకున్నా చిన్నస్థాయి జమీందారులు మాత్రం ఉన్నారని తెలంగాణ ప్రాంతం అభివృద్ధి వెనుక నాలుగువేల మంది సాయుధ పోరాట అమరవీరుల రక్తంతో తడిసిన త్యాగాలు ఉన్నాయన్నారు. నాటి నిజాం నేటి ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్టు విధానాలు ఒక్కటేనని వివరించారు. అప్పట్లో కమ్యూనిస్టులు ప్రభుత్వ పాఠశాల లతో సమానంగా గ్రామాల్లో రాత్రిపూట వయోజన పాఠశాల నడిపారని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ ,బిజెపి ఈ పోరాటాన్ని వక్రీకరిస్తూ హిందూ ముస్లిం వివాదంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాలపై తప్పుడు వక్రీకరణలు చేస్తే ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో బిజెపి ఆర్ఎస్ఎస్ కు ఏలాంటి సంబంధం లేదని అన్నారు .చాకలి ఐలమ్మ పోరాటం నేడు అందరికీ ఆదర్శమని నాడు ఐలమ్మ భూ పోరాటం అనేక గుణపాటాలను నేర్పిందని ధైర్య సాహసాలతో వీర వనిత ఆ ఉద్యమానికి ఒక గుర్తుగా మిగిలింది అన్నారు. నేడు ఆర్ఎస్ఎస్, బిజెపి హిందూ-ముస్లిం కొట్లాటగా ప్రచారం చేయడం తగదని ఇలాంటి పోరాటంలో లేనివారు హిందూ భూస్వాములకు అనుకూలంగా ఉన్నవారు నేడు హిందూ, ముస్లిం ఘర్షణగా చూపడం తగదన్నారు .
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్ పాషా, మండల కమిటీ సభ్యులు బాల గౌడు, వి కృష్ణయ్య, సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, ఖాజా హుస్సేన్, నిరంజన్, శేఖర్ రెడ్డి, రామకృష్ణ, రంగస్వామి, నరసింహా, రామకృష్ణ, శరత్, నవీన్, తిరుపతయ్య, ఆంజనేయులులి తదితరులు పాల్గొన్నారు

# సీతంపేట గ్రామంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**నమస్తే హైదరాబాద్ :**సీతంపేట గ్రామంలో విశ్వబ్రాహ్మణుల సంఘం తరపున విశ్వకర్మ జయంతిని గ్రామప్రజలు విశ్వకర్మల మధ్య ఘనంగా నిర్వహించారు విశ్వబ్రాహ్మణ గ్రామ అధ్యక్షుడైన వెలుసోజు కేదారి మరియు గౌరవ అధ్యక్షులు కృష్ణాది రాజ్ కుమార్ వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ పూజ మరియు పొన్నూజు శివప్రసాద్ వారి తండ్రి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు విశ్వకర్మలు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటారు సాయంత్రం విశ్వకర్మ జయంతిని ఊరేగింపు చేయడం జరిగినది ముఖ్యఅతిథిగా సీతంపేట మాజీ 8వ వార్డ్ సభ్యులు కృష్ణాది శ్యామల రమేష్ పాల్గొనడం జరిగింది. అలాగే చెట్లను నాటడం జరిగింది

# తెలంగాణ ప్రజలను చంపితే పండగ అవుతుందా సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే-జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రావి





**నమస్తే హైదరాబాద్ :** 1946 నుండీ 1951 వరకు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 3000 గ్రామాలలో స్వయం పరిపాలన సాగించుకుంటూ పది లక్షల ఎకరాల భూములు సాగు చేసుకుంటుంటే యూనియన్ సైన్యం వచ్చి 3000 మందిని చంపితే సెప్టెంబర్ 17 విమోచన ఎలా అవుతుందని సిపిఐ (ఎంల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అని ప్రశ్నించ్చారు. తొర్రూర్ అమరవీరుల స్తూపం వద్ద విద్రోహ దినం సందర్బంగా నిరసన సభ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న అధ్యక్షులు గా నేడు జరిగింది. దీనికి ముఖ్య అతిధి గా హాజరైన రవి మాట్లాడుతూ అనేక పోరాటాలతో త్యాగాల ద్వారా సాధించుకున్న హక్కులను అవకాశాలను కోల్పోతే అది ఏ సమాజానికైనా ద్రోహ దినమే అవుతుందన్నారు. నేడు దేశాన్ని ఏలుతున్న హిందుత్వ ఆర్ఎస్ఎస్-బిజెపి పార్టీ మత కోణం నుండి చరిత్రను వక్రీకరించే కుట్ర జరుగుతుందని, నరహంతక కాసిం రజ్వి లాంటి నాయకులకు విస్సునూరి రామచంద్రారెడ్డి లాంటి హిందూ భూస్వాముల సంపూర్ణ మద్దతు తో పాటు అప్పటి ఘోర కృత్యాలలో భాగస్వామ్యం ఉన్న చారిత్రక వాస్తవాన్ని విజ్ఞులేవరికైన అర్థమవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం నేడు భారతదేశంలో సహజ సర్వ సంపదలని అదానీ,అంబానీ లాంటి కార్పోరేట్ గుత్త పెట్టబడిదారులకు దోచిపెడుతూ పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలకు కారణం అవుతున్నారని విషయాలు ప్రజల అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమపై సాగుతున్న దోపిడీని గుర్తించకుండా మతం ముసుగులో మారణ హెూమాన్ని సాగిస్తున్న దుష్టశక్తుల కుట్రలను ఎదిరించి నిజమైన ప్రజాస్వామ్య రక్షణ ముందుకొచ్చిన వారే దేశభక్తులని అన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి రకరకాల పేర్లతో ప్రజలను మభ్యపరచడాన్ని గమనించి వాటిపై జరుగు పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు జరిగిన విద్రోహ చర్య విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవడానికి సభలు, సమావేశాలు,ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ (ఎంల్ )మాస్ లైన్ పిలుపులో భాగంగా ఈ సభ జపామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్ అరపల్లి వెంకన్న మంగళపల్లి రామస్వామి, ప్రసాద్ లింగయ్య సోమయ్య శేఖర్ వెంకటయ్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అభినందనలతో.ఎండీ షరీఫ్
సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్.

# నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



**నమస్తే హైదరాబాద్ :** భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ మరియు ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన అంతమై దాదాపు రెండేళ్లు దగ్గరికొచ్చిందని కానీ పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని,ఇంకా భానిస బ్రతుకు పోలేదని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఈదొర దొరసాని పాలన నుండి విముక్తి కల్పించేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ గారి నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు.కరోనా విపత్తు వేళా ప్రపంచం మొత్తం అతలాకుతలం అయితే ప్రపంచం మొత్తం కరోనా నివారణ మందులు అందించి భారత్ ను విశ్వ గురువు స్థానం లో నిలిపారు అని కొనియాడారు.మోడీ గారి జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాందీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు,పెదవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి, జిల్లా, మండల , వివిధ మోర్చాల బాధ్యులు కొలుపుల శంకర్,ఆలిసేరి రవిబాబు దేవరకొండ విష్ణు వర్ధన్ చారి ,గడల శేఖర్, ఆర్.రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు,గట్ల భరత్, నూకల నవీన్,నడీగడ్డ సందీప్,మంగళపళ్ళి యాకయ్య, సురేష్, సుధాకర్,విజయ్ కుమార్,నడిగడ్డ ఉపేందర్, జగదీష్, వెంకటేష్,, అశోక్,ఛలపతి రాజ్, శివ గణేష్, సంతోష్,ఉదయ్, అనసూయ,గంధం తులసి, శ్రీరాములు, మదర్ వాలెంటరీ బ్లడ్ సెంటర్ వరంగల్ చైర్మన్ పాము శ్రీనివాస్, సిబ్బంది విజయ కుమారీ,వినయ్ కుమార్,పాల్సన్,నరేష్,అంజనీ ప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా పతాక ఆవిష్కరణ









**నమస్తే హైదరాబాద్ :** శ్రీమాతా గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం తొర్రూరు పట్టణంలో శ్రీమహా విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవం దేవాలయ శాశ్వత నిధి నిర్వహణ కమిటీ మరియు మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా వైభవోపేతంగా కన్నుల పండుగ గా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి విశ్వకర్మ పతాకావిష్కరణ చేసినారు అనంతరం జ్యోతి ప్రజ్వలన గణాధిపతి పూజ పుణ్యాహవచనము రిత్విక్వరణము దీక్షాధారణ బ్రహ్మకలశస్థాపన గాయత్రీ విశ్వకర్మ పంచ బ్రహ్మ నవగ్రహ వాస్తు మండపారాధనలు మను మయ త్వష్ట శిల్పి విశ్వజ్ఞ బ్రహ్మ లకు నమస్కృతులు ఉపచారాలు అగ్ని ప్రతిష్ట విశ్వకర్మ యజ్ఞము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మూల మంత్ర హవనము పంచ బ్రహ్మ హవనములు పూర్ణాహుతి మహా నివేదన తీర్ధ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలతో విశ్వకర్మ యజ్ఞము నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆధ్వర్యులు లలితాంబిక వేద విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వేదాగమ వాస్తు జ్యోతిష్య పురోహితులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు వారి శిష్య బృందము ఆలయ అర్చకులు మరియు విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామగిరి విక్రమ్ శర్మ బ్రహ్మశ్రీ రాగి భాస్కరాచార్యులు సమక్షంలో కార్యక్రమాలు జరిగినాయి. ఈ విశ్వబ్రాహ్మణ సభ్యులు మరియు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి ఉపాధ్యక్షులు బోగోజు సదానందచారి పబ్బోజు వెంకటాచారి సహాయ కార్యదర్శులు అబ్బనపూరి పూర్ణాచారి రాగి శ్రీనివాసచారి గజ్జెల వెంకటేశ్వర్లు మరియు ఆలయ మహిళా ఉత్సవ కమిటీ సభ్యులు ఇటికేల విజయలక్ష్మి కల్లూరి కళావతి కల్లూరి స్వరూప కల్లూరి కళావతి కల్లూరి నాగమణి ఇటికేల మమత మరియు మహిళా సభ్యులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆల్లోజు ఉప్పల చారి పబ్బోజు కళాధరాచారి పాలకుర్తి దేవస్థాన కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి సోమ సత్తయ్య చారి జిల్లా ప్రధానకార్యదర్శి చేన్నోజు విజయ్ కుమార్ విశ్వబ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షులు కల్లూరి కుశాలు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ ఆలయశాశ్వత నిధి సభ్యులు కల్లూరి శ్రీనివాసచారి రాగి జగదీశ్వరా చారి పూసాల భాస్కరాచారి పొన్నోజు సోమలింగాచారి కల్లూరి ప్రకాష్ దేవరకొండ కృష్ణ ప్రసాద్ రుద్రోజు వీరబ్రహ్మచారి మండల కార్పెంటర్ సంఘం అధ్యక్షులు సల్వోజు దేవేంద్ర శ్రీనివాసచారి అంజనాచారి రామగిరి భాస్కరాచారి రుద్రోజు రమాకాంత్ మదర్ వాలంటరీ ఫౌండర్ సిరికొండ విక్రం కాసోజు సాయినాథచార్యులు. పబ్బోజు ప్రవీణ్ శర్మ శివశర్మ శ్రీనాథ్ శర్మ పెండోట జలేంద్ర చారి రాపాక రమణాచారి ఇటికేల రాంబాబు మరియు వివిధ సంఘాల బాధ్యులు పాల్గొనడం జరిగింది

# హన్మకొండ కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు...

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు...



**నమస్తే హైదరాబాద్** హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు....

తొలుత ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి కండువా కప్పి స్వాగతం పలికారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం'గా నిర్వహించాలని మా ప్రభుత్వం నిర్ణయించిదని తెలియజేయడానికి సంతోషిస్తున్నా. ఈ ఉత్సవాన్ని ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం. ఎందరో త్యాగధనుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నాం. ఆ త్యాగధనులందరికీ ఘన నివాళులర్పిస్తున్నాను. స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేది. బ్రిటీష్ వారు ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటీష్ ఇండియా ఒక భాగం కాగా, స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు మరో భాగం. మన స్వాతంత్ర సమరయోధుల, మేధావుల దూర దృష్టి మరియు ప్రభావవంతమైన చర్యల వల్ల భారత దేశం ఒక శక్తి వంతమైన గణతంత్రంగా అవతరించింది. భారతదేశ నిర్మాణంలో తెలంగాణ ప్రజలు భాగం పంచుకుని ఈ నాటికి 77 సంవత్సరాలు పూర్తయినా, తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛ పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించింది. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయి. నేటి సందర్భంలో ఆ ఉజ్వల ఘట్టాలను, ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు....

# స్వస్త్ నారి సషక్త్ పరివార్ అభియాన్ ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోండి





**నమస్తే హైదరాబాద్ :**కంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సషక్త్ పరివార్ అభియాన్ నిర్వహిస్తున్న సందర్భంగా. దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మండల మెడికల్ ఆఫీసర్ రవితేజ ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎమ్మార్వో అండాలు, ఎంపీడీవో సురేష్ కుమార్ పాల్గొని బుధవారం రిబ్బన్ కట్ చేశారు. అనంతరం జనగాం ఏరియా హాస్పిటల్ డాక్టర్ దత్తు రాజు ఈ ఎన్ టి స్పెషలిస్ట్ చెవి ముక్కు గొంతు డాక్టర్ దత్తు రాజు 14 రకాల ఆరోగ్య సేవలు పరీక్షలు నిర్వహించి 150 మంది పేషెంట్లకు చూడడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో అండాలు, ఎంపీడీవో సురేష్ కుమార్ మాట్లాడుతూ, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు.జనగాం ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు వస్తున్నారు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకొని తప్పనిసరిగా చూపించుకోవాలని తెలిపారు.

# సినిమా



## ఎంత పనిచేశావ్ అన్నా!

తేజ సజ్జా హీరో గా నటించిన లేటెస్ట్ సినిమా 'మిరాయ్'. సెప్టెంబర్ 12న విడుదలైన ఈ ఫాంటసీ యాక్షన్ ఎంటర్ టైనర్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కేవలం 5 రోజుల్లోనే వంద కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ మూవీలో రితికా నాయక్ హీరోయిన్ గా నటించింది. అలాగే సీనియర్ హీరోయిన్ శ్రియ మరో పవర్ ఫుల్ రోల్ లో కనిపించింది. వీరితో పాటు జగపతి బాబు, జయరాం వంటి సీనియర్ నటులు కూడా ఈ సినిమాలో భాగమయ్యారు. ఇక హనుమాన్ తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో ఫేమస్ అయిన తేజ సజ్జా మిరాయ్ లోనూ అదరగొట్టాడు. ఫైట్స్, యాక్షన్ సీక్వెన్స్, డైలాగుల్లో తన మార్క్ చూపించాడు. అయితే మిరాయ్ లో హీరోకు ఎంత పేరొచ్చిందో విలన్ గా మంచు మనోజ్ కు కూడా అంతే పేరొచ్చింది. మహవీర్ లామా, బ్లాక్ స్వార్డ్ అనే రెండు పాత్రలో మనోజ్ నటన నెక్ట్స్ లెవెల్ అని ప్రశంసలు వస్తున్నాయి. గత కొన్నేళ్లుగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న మనోజ్ కు ఇది గ్రేట్ కమ్ బ్యాక్ అని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మనోజ్ కూడా మిరాయ్ సినిమా విజయం తన లైఫ్ లో మర్చిపోలేదని సక్సెస్ మీట్స్ లో ఎమోషనల్ అవుతున్నాడు.

అయితే మిరాయ్ సినిమాలో విలన్ రోల్ కోసం మంచు మనోజ్ కంటే ముందు హీరో సందీప్ కిషన్ ను అనుకున్నారట మేకర్స్. తేజ సజ్జాతో కలిసి సందీప్ కిషన్ కు మిరాయ్ స్టోరీ కూడా వినిపించారట. అతనికి కూడా కథతో పాటు తన రోల్ కూడా బాగా నచ్చిందట. అయితే అప్పటికే ఉన్న కమిట్మెంట్స్ కారణంగా మిరాయ్ సినిమాను చేయలేకపోయాడట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్వయంగా మంచు మనోజ్ ఈ విషయాన్ని బయట పెట్టారు. ఇప్పటికే వరుస ఫ్లాప్ లతో సతమతమవుతున్నాడు సందీప్ కిషన్. ఎన్నో ఆశలు పెట్టుకున్న మజాకా మూవీ తనను మరింత డిజప్పాయింట్ చేసింది. ఈ నేపథ్యంలో సందీప్ కిషన్ మిరాయ్ సినిమా చేసుంటే కెరీర్ కి బాగా కలిసి వచ్చేదేమోనని సినీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.





## ఆ భయంతో చపాతీ తినడం మానేస్తున్నారా..?

భారతీయ వంటకాల్లో చపాతీ చాలా ముఖ్యమైనది. చాలా మంది రోజులో ఒక్కసారైనా చపాతీ తింటారు. కానీ ఇటీవల కాలంలో ఫిట్‌నెస్ విషయంలో శ్రద్ధ పెరిగిన చాలామంది ప్రజలు చపాతీ తినడం మానేస్తున్నారు. గోధుమల్లో గ్లూటెన్ అనే పదార్థం ఉంటుందని, ఇది ఆరోగ్యానికి హానికరమని కొందరు భావిస్తున్నారు. చపాతీ తినడం వల్ల బరువు పెరుగుతుందని, షుగర్ లెవెల్స్ పెరుగుతాయని కూడా నమ్ముతున్నారు. అయితే నిజంగా చపాతీ తినడం హానికరమా? నిపుణులు ఏమి చెబుతున్నారో తెలుసుకుందాం.

నిపుణులు ఏమంటున్నారు?

హెూలిస్టిక్ డైటీషియన్ డాక్టర్ గీతికా చోప్రా ప్రకారం.. గోధుమ అనేది ఒక సంక్లిష్ట కార్బోహైడ్రేట్. ఇది రోజంతా మీ శక్తి స్థాయిలను నిలకడగా ఉంచడంలో సహాయపడుతుంది. శుద్ధి చేసిన పిండి లాంటి సాధారణ కార్బోహైడ్రేట్లు శక్తిని త్వరగా పెంచి, త్వరగా తగ్గిస్తాయి. కానీ గోధుమ రోటీలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

చపాతీ కలిగే లాభాలు:

బరువు నియంత్రణ: చపాతీ త్వరగా కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీనివల్ల అతిగా తినడాన్ని తగ్గించుకోవచ్చు, తద్వారా బరువును నియంత్రించుకోవచ్చు.


కండరాల పెరుగుదల: గోధుమల్లో కండరాల నిర్మాణానికి అవసరమైన ప్రోటీన్ ఉంటుంది.

విటమిన్లు, ఖనిజాలు: ఇందులో విటమిన్ బి, ఐరన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి జీవక్రియ, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

గుండె ఆరోగ్యం: గోధుమలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ఎవరు తినకూడదు..?

కొంతమందికి గ్లూటెన్ పడదు. అలాంటి వారికి చపాతీ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి, గోధుమలకు బదులుగా రాగి, జొన్న వంటి గ్లూటెన్ రహిత పిండితో చేసిన రోటీలను తీసుకోవడం మంచిది. ఒకవేళ మీకు గ్లూటెన్ పడకపోతేనే గోధుమ రోటీని మానేయండి. మిగిలిన వారందరికీ గోధుమ రోటీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉన్న పోషకాలు మీ మొత్తం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి.



## పవర్‌ఫుల్ బెనిఫిట్స్ ఉన్న పాషన్ ఫ్రూట్

పాషన్ ఫ్రూట్..దీనిని కృష్ణ పండు అని కూడా పిలుస్తారు. ఇది తీగజాతి మొక్క. దీని ఆకులు, పండ్ల అద్భుత లక్షణాల గురించి తెలిస్తే%ొ%ఎక్కడ కనిపించినా కూడా వదలకుండా తెచ్చుకుని తినేస్తారు.. ఈ పండు లోపలి భాగం జ్యూసీగా మెత్తగా ఉంటుంది. ఇది శక్తివంతమైన ఫైబర్‌తో నిండి ఉంటుంది. ఈ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ కృష్ణ పలం తీసుకోవడం వల్ల మదుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. అంతేకాదు.. పాషన్ ఫ్రూట్ ఆకులు కూడా పండ్ల లాగే పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి.

పాషన్ ఫ్రూట్ ఆకులో విటమిన్ సి, ఇతర పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి ప్రయోజనకరంగా ఉంటాయని రుజువు చేస్తాయి. ఆకులను కూరగాయలుగా తినవచ్చు. ఇది శరీరానికి అవసరమైన విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. పాషన్ ఫ్రూట్ ఆకులు ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న రోగులకు ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ ఆకుల రసం లేదా కషాయాలను తీసుకోవడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు. ఇది దీర్ఘకాలంలో మధుమేహం ప్రభావాలను తగ్గిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచి గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతుంది.

కృష్ణ ఫలంలో విటమిన్ ఏ బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. అంధత్వాన్ని తగ్గిస్తుంది. కంటి పనితీరును మెరుగుపరుస్తుంది. బరువు పెరగడం వల్ల కలిగే జీవక్రియ రుగ్మతలను తొలగిస్తుంది. కృష్ణ ఫలంలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. తరచూ కృష్ణ ఫలం తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్, క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతుంది. పాషన్ ఫ్రూట్ ఆకులను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని అన్నారు.

## టీమిండియాకు గుడ్‌న్యూస్..

భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆమె హాఫ్ సెంచరీతో ఆమె సత్తా చాటింది. మంగళవారం విడుదలైన ఐసీసీ వన్డే మహిళల బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ముల్లన్‌పూర్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో మంధాన 63 బంతుల్లో 58 పరుగులు చేసింది. కానీ ఆమె ఇన్నింగ్స్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైంది. ఆస్ట్రేలియా సులభంగా లక్ష్యాన్ని సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెప్టెంబర్ 30న ప్రారంభమయ్యే మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌నకు ముందు ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచిన మంధాన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

తొలి వన్డేలో మంధాన అర్ధ సెంచరీతో ఏడు రేటింగ్ పాయింట్లు సంపాదించింది. దీంతో ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కైవర్-బ్రంట్ కంటే నాలుగు పాయింట్లు ముందుకు వచ్చింది. ఆమె రెండవ స్థానానికి పడిపోయింది. మంధానకు 735 రేటింగ్ పాయింట్లు ఉండగా, స్కైవర్-బ్రంట్‌కు 731 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. మంధాన తొలిసారిగా 2019లో ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది.

ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 64 పరుగులు చేసిన ఓపెనర్ ప్రతీకా రావల్ నాలుగు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకోగా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ హర్లీన్ డియోల్ 54 పరుగులతో 43వ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా తరపున, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ బెత్ మూనీ 77 పరుగులతో అజేయంగా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకోగా, అన్నాబెల్ సదర్లాండ్ (నాలుగు స్థానాలు ఎగబాకి), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (13 స్థానాలు ఎగబాకి) తమ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీలు చేసిన తర్వాత సంయుక్తంగా 25వ స్థానానికి చేరుకున్నారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కిమ్ గార్త్, స్పిన్నర్ అలానా కింగ్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక్కొక్క స్థానం ఎగబాకి నాలుగు, ఐదవ స్థానాలకు చేరుకున్నారు.



## వరుసగా మూడో మ్యాచ్‌లోనూ పాక్ ఓపెనర్ డకౌట్

ఆసియా కప్ 2025లో పాకిస్థాన్ డూ ఆర్ డై మ్యాచ్ ఆడుతోంది. ఇప్పటికే టీమిండియాతో జరిగిన మ్యాచ్‌లో ఓడిన పాక్.. లీగ్ దశ దాటి సూపర్ ఫోర్‌కు క్వాలిఫై అవ్వాలంటే యూఏఈపై కచ్చితంగా గెలిచి తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సూపర్ ఫోర్‌కు క్వాలిఫై అయిపోయింది. యూఏఈ, పాకిస్థాన్‌పై టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక ఒమన్‌తో నామమాత్రపు మ్యాచ్ మిగిలి ఉంది.

అయితే ప్రస్తుతం యూఏఈతో జరుగుతున్న మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడిపోతే.. లీగ్ దశలోనే ఇంటి బాటపడుతుంది. గ్రూప్ ఏ నుంచి ఇండియాతో పాటు యూఏఈ సూపర్ ఫోర్‌కు క్వాలిఫై అవుతుంది. ఇంతటి కీలక మ్యాచ్‌లో టాస్ ఓడిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ పాకిస్థాన్ ఓపెనర్ షైమ్ అయ్యూబ్ డకౌట్ అయ్యాడు. గత రెండు మ్యాచ్‌ల్లోనూ డకౌట్ అయిన అయ్యూబ్ ఇప్పుడు వరుసగా మూడో మ్యాచ్‌లోనూ హ్యాట్రిక్ డకౌట్ అయ్యాడు.

ఒమన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో, అలాగే టీమిండియాతో జరిగిన రెండో మ్యాచ్‌లో హార్థిక్ పాండ్యా బౌలింగ్‌లో ఇన్నింగ్స్ తొలి బంతికే అవుట్ అయ్యాడు. ఇప్పుడు కూడా సున్నా పరుగులకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్ కంటే ముందు ఓ పాకిస్థాన్ ఆటగాడు.. షైమ్ అయ్యూబ్ గురించి మాట్లాడుతూ.. షైమ్ అయ్యూబ్ ఇంకా తన 80 శాతం ఆటను ఈ ప్రపంచానికి చూపించలేదని భారీ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. కానీ తీరా గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత షైమ్ అయ్యూబ్ వరుస డకౌట్లతో నవ్వుల పాలవుతున్నాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..